- లోక్‌పాల్‌గా జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్!
- 68 మంది ఎంపీలకు రాజ్యసభ వీడ్కోలు
- ఫేక్‌బుక్ లైవ్‌లో శివసేన నేత కొడుకు కాల్చివేత
- ఢిల్లీలో కేరళ , తమిళనాడు సీఎంల నిరసన
- వాట్సాప్‌లో థర్డ్ పార్టీ చాట్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




దేశ ఆర్థికం హస్తవ్యస్తం

యూపీఏ పాలనపై మోదీ సర్కారు శ్వేతపత్రం

ప్రతిగా బ్లాక్ పేపర్ విడుదల చేసిన కాంగ్రెస్

› 7


శుక్రవారం FRIDAY 9.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 225 ‖ వెల (Price) రూ.6.50 | అమావాస్య

శుక్రవారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 6-15. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి ఉదయం 8-03 వరకు, తదుపరి అమావాస్య తెల్లవారుజామున 4-29 వరకు. నక్షత్రం: శ్రవణం రాత్రి 11-28 వరకు. వర్జ్యం: రాత్రి 3-00 నుంచి తెల్లవారుజామున 4-25 వరకు. రాహుకాలం: ఉదయం 11-04 నుంచి పగలు 12-30 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-04 నుంచి ఉదయం 9-49 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-53 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: పగలు 2-16 నుంచి పగలు 3-41 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## వివస్త్రను చేసి.. కారం కొట్టి..

కామారెడ్డి జిల్లాలో దళిత మహిళపై పాశవిక దాడి

వివాహేతర సంబంధం ఆరోపణలపై అకృత్యం

ఆలస్యంగా వెలుగులోకి..

ఘటనలో కాంగ్రెస్ నేతల ప్రమేయం.. కేసు నమోదు చేయని పోలీసులు

నిజామాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సభ్య సమాజం తల దించుకొనే దారుణం ఆలస్యంగా వెలుగు చూసింది. దళితురాలిని వివస్త్రను చేసి కారం చల్లి చితకబాదిన ఘటన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని ఓ గ్రామంలో సంచలనంగా › 10వ పేజీలో

## 'కాంగ్రెస్'కూ 40% కమీషన్

కర్ణాటకలో మునుపటి బీజేపీ సర్కారును మించి అవినీతి

గతంలో ప్రజాప్రతినిధులే కమీషన్ అడిగేవారు

ఇప్పుడు అధికారులూ లంచాలకు ఒత్తిడి చేస్తున్నరు

కర్ణాటక కాంగ్రెస్ సర్కారుపై కాంట్రాక్టర్ల సంఘం తీవ్ర ఆరోపణలు › 12



## అప్పు 'డే' భగభగలు

రాష్ట్రంలో 40 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు

వచ్చే నాలుగు రోజుల్లో మరింత పెరగనున్న వేడి

10, 11 తేదీల్లో ఉత్తర తెలంగాణలో వర్షాలు

హైదరాబాద్‌లో 38.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

› 11



## ఆఫ్‌లైన్‌లోనూ ఈ-రుపీ


ద్రవ్యోల్బణం 4.5 శాతం

గరిష్ఠ స్థాయిలోనే వడ్డీరేట్లు

ఆరోసారీ రెపో రేటు యథాతథం

ద్రవ్యోల్బణం తగ్గే వరకు ఆర్బీఐ వైఖరి ఇదే..

› 14





బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ తమిళిసై, వేదికపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

# 2 టీఎస్‌పీఎస్సీ ద్వారా లక్షల కొలువులిస్తం

## 'నిర్దిష్ట సమయంలో' ఆరు గ్యారెంటీల అమలు

## ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై

సామాజికవర్గాలకు న్యాయం చేసేందుకు కులగణన

నూతన పారిశ్రామిక, ఎంఎస్‌ఎంఈ, ఇంధన పాలసీలు

50 నుంచి 100 ఎకరాల్లో ఏఐ-సిటీ ఏర్పాటు: గవర్నర్

హైదరాబాద్, ఫిబ్రవరి 8(నమస్తే తెలంగాణ): తమ ప్రభుత్వం నిర్దిష్ట సమయంలోపు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా దాదాపు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ గురువారం ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, › 2వ పేజీలో

### బడ్జెట్ భేటీ 4 రోజులే..

12 రోజులు నడుపాలన్న బీఆర్‌ఎస్ › 3

కేసీఆర్ కోరినా బీఏసీ సమావేశానికి హరీశ్‌ను అనుమతించని స్పీకర్

### ప్రతిపక్ష నేతకు ఇరుకు గది!

సంప్రదాయ విరుద్ధంగా చాంబర్ తొలగింపు › 2



### అన్నీ అర్ధసత్యాలే

రుణమాఫీ, పంట బోనస్ నిరుద్యోగ భృతి ప్రస్తావనేది?

గ్యాస్, గృహజ్యోతి మినహా మిగిలిన హామీల సంగతేంది?

మిగిలింది 40 రోజులే.. ఈలోగా 'కోడ్' వస్తే?

గవర్నర్ స్పీచ్‌పై హరీశ్ ఫైర్ › 2



పార్లమెంట్ ముట్టడికి బయల్దేరిన రైతులను ఢిల్లీ- నోయిడా సరిహద్దుల్లో అడ్డగించిన పోలీసులు

## హస్తినను తాకిన కిసాన్ సెగ

భూ పరిహారం, ఇతర సమస్యలపై రణనినాదం

పార్లమెంట్ ముట్టడికి రైతు సంఘాల పిలుపు

వేలాది ట్రాక్టర్లతో రోడ్లపైకి వచ్చిన అన్నదాతలు

అడ్డుకున్న పోలీసులు.. భారీగా ట్రాఫిక్ జామ్

ఢిల్లీ-నోయిడా సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత › 7

*ఢిల్లీ శివారులో గురువారం రైతన్నలు కదం తొక్కారు. తమ సమస్యలపై నోయిడా, గ్రేటర్ నోయిడా పరిధిలో సుమారు వంద గ్రామాలకు చెందిన వేలాది మంది రైతులు పార్లమెంట్ ముట్టడికి ప్రయత్నించారు. ఢిల్లీ శివారులోని మహామాయ ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఢిల్లీ-నోయిడా సరిహద్దుల్లో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది.*



## ఆశావర్కర్ల ఆకలి కేకలు › 10

రెండు నెలలుగా వేతనాల్లేక ఇబ్బందులు

చిరుద్యోగులతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం

సమ్మెకు సిద్ధమవుతున్న ఆశా కార్యకర్తలు

నేడు కలెక్టరేట్ల ఎదుట నిరసన కార్యక్రమాలు

## ఓటర్లు 3.3 కోట్లు

రాష్ట్రంలో మహిళా ఓటర్లే అధికం

తుది జాబితా విడుదల చేసిన ఈసీ



హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. దీని ప్రకారం పురుషులతో పోలిస్తే మహిళా ఓటర్లే అత్యధికం. రాష్ట్రంలో మొత్తం 3,30,37,113 ఓటర్లు ఓటర్లు ఉండగా వారిలో 1.64 కోట్ల మంది పురుషులు కాగా, 1.65 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా 7,19,104 మంది ఓటర్లను కొత్తగా చేర్చినట్టు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. 5,26,867 ఓటర్లను జాబితా నుంచి › 10వ పేజీలో

# పింఛనో రామచంద్రా!

## 2 నెలలుగా అందని ఆసరా సాయం

*దేశంలోనే అత్యధిక ఆసరా పింఛన్లతో ప్రజా సంక్షేమాన్ని కొంత పుంతలు తొక్కించింది కేసీఆర్ సర్కార్. లబ్ధిదారులకు నెలనెలా పింఛన్ ఠంచన్‌గా అందేది. ఇప్పుడు ప్రభుత్వం మారింది. పింఛన్ మొత్తాన్ని పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు.. కొత్త పెన్షన్ ఇవ్వకపోగా, ఉన్నదైనా సమయానికి పంపిణీ చేయడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలైనా.. ఆసరా పింఛన్ల కోసం పలు జిల్లాల్లో లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు.*

- మెజార్టీ జిల్లాల్లో ఇంకా మొదలుకాని పెన్షన్ పంపిణీ
- వృద్ధుల నుంచి దివ్యాంగుల వరకు ఎదురుచూపులు
- పెంపు దేవుడెరుగు.. ఉన్నదీ ఇవ్వని కాంగ్రెస్ సర్కార్
- కేసీఆర్ హయాంలోనే నయమంటున్న లబ్ధిదారులు
- కొత్త పింఛన్ గ్యారెంటీ ఏమైందంటూ నిలదీతలు





### పింఛన్ అందక ఓ పూట ఉపాసమే

నా భర్త ఐదేండ్ల కిందనే చనిపోయిండు. ముగ్గురూ బిడ్డలే. అందరి పెండ్లిండ్లు చేసిన. ఒక్కదాన్నే ఉంటున్న. శాతగాని టైముల పెద్దకొడుకోలె కేసీఆర్ నెలకు రూ.2016 పింఛన్ ఇచ్చి ఆదుకున్నడు. 2 నెలల సంది పింఛనొస్తలేదు. పైసల్లేక ఈ నెల బియ్యం తెచ్చుకోలె. ఒకపూట ఉపాసమే ఉండుడైతాంది. రందితో సగమైతన్న.

- జక్కని మల్లవ్వ, వృద్ధురాలు, సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండునెలలు కావస్తున్నా ఆసరా పింఛన్ల పంపిణీపై నిర్లక్ష్యం రాజ్యమేలుతున్నది. పింఛన్ సొమ్ముపైనే ఆధారపడిన దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికుల బతుకులు దయనీయంగా మారాయి. కొత్త సర్కారు రాగానే పింఛన్ సొమ్మును నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తామని ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. తమ ఖాతాల్లో పెంచిన సొమ్ముతోనే డబ్బులు పడతాయనుకున్న లబ్ధిదారుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. మెజార్టీ జిల్లాల్లో ఇంతవరకు పాత పింఛన్ సొమ్ముకే దిక్కులేకుండా పోయింది. కొత్త పింఛన్ సొమ్ముపైనా సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆసరా పైసలు పడ్డాయో లేదోనని లబ్ధిదారులంతా బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారు. ఎవరికీ చెప్పుకోలేక సతమతమవుతున్నారు. అధికారుల వద్దకు వెళ్లి ఆరా తీస్తే ఇంకా రాలేదన్న సమాధానంతో ఆవేదనకు లోనవుతున్నారు. కొన్ని జిల్లాల్లో అదీ గత ఆసరా పింఛన్ సొమ్మును పంపిణీ చేసిన ప్రభుత్వం మెజార్టీ జిల్లాల్లో పంపిణీ చేయలేదు. కానీ కేసీఆర్ ప్రభుత్వం మాత్రం దివ్యాంగులకు రూ.4016, ఇతర లబ్ధిదారులకు రూ.2016 చొప్పున › 10వ పేజీలో